విలేఖర్లు కావలెను
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇన్చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.
సంప్రదించ వలసిన నెంబర్:
7095999737,9908103501

# జ్యోతి ప్రభంజనం
తెలుగు దిన పత్రిక

కంప్లిమెంటరీ కాపీ ఎడిటర్: రాపోలు లింగస్వామి 23 -08 -2026 ఆదివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో
# లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. శనివారం లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్ పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు.

**లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు : సీఎం సలహాదారు రామకృష్ణారావు**

లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చిం చామనివెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు – అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు



చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. ాుఇఓ, బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు.

# గచ్చిబౌలి ఘటన.. అలాంటి బిల్డింగ్‌లు అన్నీ కూల్చేస్తాం

హైదరాబాద్:గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో 50 గజాల స్థలంలోని ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బిల్డర్ సాజిద్ కట్టే బిల్డింగ్‌లన్నీ ఇలాగే ఉంటాయని స్థానికులు చె బుతున్నారని. కొద్ది రోజుల్లోనే ఈ భవనాలన్నింటినీ కూల్చేస్తామ న్నారు. "50 గజాల్లో ఏడంతస్తు భవనం కట్టడంతో పాటు దానిపై మరో పెంట్ హౌస్ కూడా వేస్తున్నారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి భవనాలు చాలా ఉన్నాయి. ఇక్కడి చాలావాటికి సెట్‌బ్యాక్‌లు లేవు. నిబంధనలకు విరుద్ధంగాఉన్న భవనాలను కూల్చేస్తాం. ఇక్కడి భవ నాలు హాస్టల్స్‌కోసం వాడుతున్నారు. వీటిని ఖాళీ చేయాలని యజ మానులకు సూచిస్తున్నాం.



## దానం నాగేందర్‌పై అనర్హత
# పిటిషన్ తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ (అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశాడని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.




# ఆటోడ్రైవర్ల బంద్ కు సంపూర్ణ మద్దతు

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదారబాద్ :న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్లు ఈనెల 24 నుంచి తలపెట్టిన బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల



కవిత తెలిపారు. శనివారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ) సహా పలు ఆటో యూనియన్ ల నాయకులతో కలిసి బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలు ఇచ్చి లాస్ట్ మైల్ కనెక్టివిటీ సర్వీస్ ప్రారంభించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ సర్వీస్ ను ఇప్పుడున్న ఆటోడ్రైవర్లతో నడిపించాలని డిమాండ్ చేశారు. ఆటో, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలని.. ఓలా, ఉబర్, ర్యాపిడోలకు బదులుగా ప్రభుత్వమే యాప్ తీసుకురావాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు.

**శిశువు మృతికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కామారెడ్డి జీజీహెచ్ లో శిశువు మృతిపై ఎక్స్ (ట్విట్టర్)లో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసవం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన ఎక్కపల్లి తండాకు చెందిన గర్భిణికి సకాలంలో డెలివరీ చేయకపోవడంతోనే శిశువు మృతిచెందిందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు తరచు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. శిశువును కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# రసూల్‌పురలో ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభం

### పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరం

కంటోన్మెంట్,జ్యోతి ప్రభంజనం,ఆగస్టు 22 :కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు నంబర్ 2 పరిధిలోని రసూల్‌పుర మార్గదర్శిని కాలనీలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. మార్గదర్శిని కాలనీ జైన్ మందిర్ కమ్యూనిటీ హాల్‌లో జన హిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంప్‌లో స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను కూడా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు జన హిత ట్రస్ట్, మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లోనూ ఇలాంటి ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా సేవా సంస్థలు, స్థానిక సంఘాలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జన హిత ట్రస్ట్ సభ్యులు, మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడదతో కాకాని దళిత కాలనీ వాసుల అవస్థలు

నరసరావుపేట, జ్యోతి ప్రభంజనం, :నరసరావుపేట మండలం లోని కాకాని గ్రామ దళిత కాలనీ వాసులు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంత కాలంగా కోతుల గుంపులు కాలనీ లోకి వచ్చి దాడులకు పాల్పడుతుండటం తో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో దళిత కాలనీ వాసులు ఇంటి నుండి బయటకు భయాందోళనకు గురవుతు న్నారు. విషయం తెలుసుకున్న వ్యవసా య కార్మిక సంఘం జిల్లా నాయకులు టి.పెద్దిరాజు శనివారం కాకాని గ్రామం లోని దళితవాడను సందర్శించి, కోతుల దాడిలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నెలలతరబడి కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పలువురు దాడులకు గురై గాయపడినట్లు తెలిపారు. కోతుల దాడిలో గాయపడిన వారు పనులకు వెళ్లలేక, వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని టి.పెద్దిరాజు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి వైద్య సహాయం అందించేందుకు దళితవాడలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ వాసుల భద్రత దృష్ట్యా కోతుల సమస్య నుండి పరిష్కారం చూపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించిన తొర్లకొండ అంజయ్య

నరసరావుపేట, జ్యోతి ప్రభంజనం, ఆగస్టు 22పల్నాడు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నూతన బాధ్యతలు స్వీకరించిన రొంపిచర్ల మాజీ ఎంపీపీ తొర్లకొండ మంగమ్మ, ఆమె భర్త తొర్లకొండ అంజయ్య గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తొర్లకొండ మంగమ్మ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టతకు, మహిళా విభాగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల్లో వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల నాయకులతో పాటు నరసరావుపేట పట్టణ, మండల స్థాయి ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఉపాధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు.



## సంపాదకీయం

# ఐదేళ్ల ఏలుబడి..

ఇరవై సంవత్సరాలు?నలుగురు అధ్యక్షులు?రెండు ట్రిలియన్ డాలర్లు. అఫ్ఘానిస్థాన్‌లో పరిస్థితిని మళ్ళీ మొదటికి తేవడానికి అమెరికా పెట్టిన ఖర్చు, పడిన శ్రమ ఇది. తాలిబాన్ పాలనకు ఐదేళ్ళు నిండిన సందర్భంలో మాధ్యమాలు గతాన్ని స్మరించుకున్నాయి. అఫ్ఘాన్‌లో మిగిలిన కొద్దిమంది అమెరికా సైనికులూ పెట్టాబేడా సర్దుకొని పోతూంటే, కాబూల్ వైపు దూసుకొస్తున్న తాలిబాన్ చేతిలో చావు ఖాయమని భయపడ్డవారంతా ప్రాణాలకు తెగించి విమానాల వెంట పరుగులు తీసిన ఆ దృశ్యాలు ఇప్పుడు మళ్ళీ తెరమీద కనిపించాయి. ఈ ఐదేళ్ళ తాలిబాన్ ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్‌కు ఒరిగిందేమిటి, పోయిందేమిటన్న ప్రశ్నలను అటుంచితే, అప్పట్లో ఊహకు కూడా అందనిది? తాలిబాన్‌తో భారత్ స్నేహం, పాకిస్థాన్‌తో దాని వైరం?ఇప్పుడు నిజమైంది. శత్రువుకు శత్రువు మిత్రుడవుతాడు. తాలిబాన్ తిరిగి కాబూల్‌ను వశం చేసుకున్న ఐదేళ్ళనాటి సందర్భాన్ని పురస్కరించుకొని, న్యూఢిల్లీలోని అఫ్ఘాన్ రాయబార కార్యాలయంలో నిర్వహించిన 'విజయదినోత్సవం'లో భారత్ పాల్గొంది. విదేశాంగశాఖలో పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఇరాన్ వ్యవహారాలను పర్యవేక్షించే జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్ జెండా పక్కన నిలబడి, చార్జ్ డి ఎఫైర్స్‌గా వ్యవహరిస్తున్న నూర్ అహ్మద్ నూర్ ఈ సందర్భంగా ఉభయ దేశాల మధ్యా పెరిగిన సాన్నిహిత్యాన్ని ప్రశంసించారు, విభిన్నరంగాల్లో సహకారాన్ని ప్రస్తావించారు. అఫ్ఘానిస్థాన్ పక్షాన నిలిచినందుకు భారత్‌కు ధన్యవాదాలు చెబుతూ, అంతర్జాతీయ వేదికలపై మరింత మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో పాకిస్థాన్ పాలుపంచుకోకపోవడం సహజం. తాలిబాన్ పాలనను అధికారికంగా గుర్తించకుండానే భారతదేశం దానితో నెయ్యం నెరపుతోంది. రాయబార కార్యాలయం వెలుపలి జెండాకొయ్యమీద గత కాలపు ఇస్లామిక్ 'రిపబ్లిక్' ఆఫ్ అఫ్ఘానిస్థాన్ జెండా ఎగురుతూంటే, లోపల మాత్రం తాలిబాన్ తమ జెండాతో కార్యక్రమాలు నిర్వహించుకుంటోంది. గత ఏడాది అక్టోబర్‌లో అఫ్ఘాన్ విదేశాంగమంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ తన విలేకరుల సమావేశాన్ని నిర్వహించినప్పుడు కూడా ఈ రెండు జెండాలూ కనిపించాయి. ఆ సమావేశంలో ముత్తాఖీ భారత్‌ను పొగుడుతూ, పాకిస్థాన్‌ను చీల్చిచెండాడారు. తమ గడ్డమీద భారత వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించబోమని హామీ ఇచ్చారు. భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తో ముత్తాఖీ భేటీ, ఇరువురి కరచాలనంతో అప్పటివరకూ ఉన్న సందేహాలన్నీ చెదిరిపోయాయి. తాలిబాన్ పునరాగమనం తరువాత భారత్?అఫ్ఘాన్ మధ్య జరిగిన అత్యున్నతస్థాయి సమావేశం అది. ఆ తరువాత, కాబూల్‌లో నామమాత్రంగా ఉన్న ఒక కార్యాలయం పూర్తిస్థాయి దౌత్యకార్యాలయంగా మారింది, అఫ్ఘాన్‌లో పలురంగాల్లో పెట్టుబడులకు భారత్ సిద్ధపడింది. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబాన్‌పై అక్కడక్కడ వివిధ గ్రూపులు అడపాదడపా దాడులు జరుపుతున్నప్పటికీ, గతంతో పోల్చితే, ఇప్పుడు ఆ దేశం పూర్తిగా తాలిబాన్ చేతుల్లోనే ఉంది. మహిళలు, విద్య, హక్కులు ఇత్యాది విషయాల్లో శాసనాల మాట ఎలా ఉన్నా, గతంతో పోల్చితే కాఠిన్యం తగ్గిందని అంటారు. తాలిబాన్ ప్రవేశానికి ముందువరకూ అఫ్ఘానిస్థాన్‌లోకి ప్రవహించిన విదేశీసాయం నిలిచిపోవడంతో దేశ ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. తాలిబాన్ గతపాలనలో పాకిస్థాన్‌కు కుడిభుజంగా ఉంటూ దాని నుంచి ఆర్థిక, ఆయుధ సాయం విస్తృతంగా పొందింది. పాక్ సైనిక, గూఢచర్య విభాగాల ఆదేశాలకు అనుగుణంగా భారత్ సహా చాలా దేశాలకు చేటు చేసింది. అమెరికా, దాని మిత్రదేశాల ప్రయోజనాలకు భంగం కలిగించనన్న హామీతో, పాకిస్థాన్ సాయంతో అది మళ్ళీ అఫ్ఘానిస్థాన్‌లో కాలూనింది. తన పొరుగు దేశం తాలిబాన్ వశం కాగానే ఇమ్రాన్‌ఖాన్ ఆనందంగా అల్లాకు కృతజ్ఞతలు తెలియచేశారు. కానీ, ఆ సంతోషం ఎక్కువకాలం నిలవలేదు. పాకిస్థాన్‌కు తాలిబాన్ బద్ధశత్రువై, ఉభయ దేశాల మధ్యా ప్రస్తుతం ప్రకటిత యుద్ధమే సాగుతోంది. అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారతదేశం తాలిబాన్‌కు దగ్గరైంది. ప్రస్తుతానికి పరిస్థితి అనుకూలంగా ఉన్నా, అమెరికా, పాకిస్థాన్ అనుభవాల దృష్ట్యా తాలిబాన్‌తో కాస్తంత ఎడం పాటిస్తూనే భారత్ తన ప్రయోజనాలను చక్కబెట్టుకోవాలి. మహిళలు, జాతి, మత మైనారిటీలపై అణచివేతకు స్వస్తిచెప్పి, ప్రజావ్యతిరేకత లేకుండా జాగ్రత్తపడితేనే అన్నిదేశాల సాయంతో, ఆమోదంతో తన ఆర్థిక వ్యవస్థ చక్కదిద్దుకోవడం తాలిబాన్‌కు సాధ్యపడుతుంది.

# చిరంజీవికి భారతరత్న అవార్డు ఇవ్వాలి

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
### ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు
### రక్తదాన శిబిరం ఏర్పాటు
### రైల్వే స్టేషన్ ఆవరణలో పేదలకు అన్నదానం

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):సామాజిక సేవలను అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న అవార్డును ప్రదానం



చేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మైటీ మెగాస్టార్ స్టేట్ ఫ్యాన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో శనివారం రైల్వే స్టేషన్ ఆవరణలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ చిరంజీవి మధ్యతరగతి కుటుంబంలో జన్మించికృషి దీక్షా దక్షితలు కఠోర పరిశ్రమ వృత్తి పట్ల అంకితభావం అనునిత్యం అహర్నిశలు కష్టపడే మనస్తత్వం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇటు సినీ రంగంలో రాణిస్తూ అటు సామాజిక సేవలందిస్తున్న చిరంజీవిని గుర్తించి ఆయనకు ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డును ప్రధానం చేయాలని కోరారు. అదేవిధంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సేవలను కొనియాడారు. సభ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం రూపశిల్పి మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఏ హీరోకు లేని సేవ తత్పరులైన అభిమానులు చిరంజీవికి మాత్రమే ఉన్నారని మెగాస్టార్ చిరంజీవిలో కష్టించే మనస్తత్వం అందరినీ ప్రేమించే మనస్తత్వం నిరంతర సేవా తత్పరత ఉందన్నారు. తాను చిరంజీవి అభిమానిని కావడం పూర్వజన్మ సుకృతమని అన్నారు.మెగాస్టార్ చిరంజీవి పొందని అవార్డులు రివార్డులు లేవని తప్పకుండా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును అందించాలని విజ్ఞప్తి చేశారు.తొలుత మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కేక్ ను కట్ చేసి అతిథులందరూ ఆనందంతో ఒకరికొకరు తినిపించుకొని పంచిపెట్టారు. అనంతరం మెడికేర్ డయాగ్నస్టిక్స్ సెంటర్ అధినేత డాక్టర్ ప్రవీణ్ సారధ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పేదవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.తొలుత ప్రముఖ కళాకారులైన స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, అపర బాలు అల్లి శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మధుర గాయని మణి మునీల ఆలపించిన చిరంజీవి చిత్రాల్లోని పాటలు అందరిని ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు, కార్పొరేటర్లు కనుకుంట శ్రీను కేకే, బ్యాండ్ దుర్గా, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, అసోసియేషన్ నాయకులు స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, అపరబాలు అల్లిశంకర్, సింగరేణి సేవా సమితి నాయకురాలు మునీల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, గుగులోత్ కృష్ణ, విగ్నేష్, సురేందర్, సల్మాన్ ఖాన్ తోతా, డాక్టర్ తమ్మళ్ళ జోసెఫ్ రవి, శనగ లక్ష్మణ్, ఉల్లోజు వెంకటరమణ,ప్రిన్సిపల్ దేవీలాల్, చింతల యాడ్స్ ప్రవీణ్, అంతోటి రాజు, బడికల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మద్దెల ఆదర్శ్, కేదాసి కిరణ్, ఆఫ్రైమ్ చింటూ, అఖిల్, పెనగడప శ్రీను, రాజేశ్వరరావు, సాయి కుమార్ పాల్గొనగా రక్తదాన శిబిరాన్ని సరళ బ్లడ్ బ్యాంక్ నుండి రామకృష్ణ వినయ్ కిరణ్ తదితరులు నిర్వహించారు.

# రైస్ ఇండస్ట్రీస్ ని ఆదుకోవాలి

నల్లగొండ: ఆగస్టు 22(జ్యోతి ప్రభంజనం):రైస్ ఇండస్ట్రీస్ ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.చిట్యాల లో శనివారం నాడు జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లు యజమానులు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు, ప్రజలకు సహకారం అందిస్తున్నారని అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఐదు వందలకు పైగా రైస్ మిల్లులు ఉండి,వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన వారికి సరైన సహకారం లభించటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి యాభై లక్షల క్వింటాళ్ల ధాన్యం ఐకేపీ, రైతు, మహిళా సొసైటీ ల కొనుగోలు చేసి, సివిల్ సప్లై,యప్ సి ఐ ల ద్వారా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినా రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని చెప్పారు. ఇటీవల 2024-25 మరియు 26 సం,రం సీజన్ లో పెద్ద యెత్తున ధాన్యం సేకరణ చేశారు.కానీ కొంత మంది యాజమానులు బియ్యం గా మార్చి,ప్రభుత్వానికి అందించటంలో ధాన్యం అమ్ముకొని దోషులుగా ఉన్నారు.అందులో కొంత మంది పై కేసులు పెట్టి, జైలు కు కూడా పంపించారు.వారి తప్పులన్నీ సమర్ధించేది లేదు.కానీ ఈ పేరుతో మిగిలిన పరిశ్రమ యాజమాన్యం పై ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్,అధికార యంత్రాంగం కూడా కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం సరైనది కాదని విమర్శించారు.గత బి ఆర్ యస్,



నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పన్నెండు సంవత్సరాల కాలంలో ఆరు వేల కోట్ల రూపాయల బకాయిలు రైస్ మిల్లు యజమానులకు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలి కానీ, బెదిరించి, కేసులు నమోదు చేయాలనే ఆలోచనలు విరమించుకోవాలని కోరారు.రైస్ ఇండస్ట్రీలో జరిగే అవకతవకల పై పూర్తి స్థాయిలో సమీక్షలు జరిపి సరైన పద్ధతిలో నడిపే యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బొడ్డు బాబురావు,అవిశెట్టి నర్సింహా,పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించాలని ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. సెప్టెంబరు1వ తేదీన కొత్తగూడెంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెంలో సింగరేణి హాస్పిటల్, బాబు క్యాంపు, బర్మా క్యాంపు, నర్సు క్వార్టర్స్ లో గేట్ మీటింగులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి హాస్పిటల్లో ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురైన వారికి వైద్యం చేయడం లేదని అవేదన వ్యక్తం చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం ఉందని దానిని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పుఇచ్చినా హై పవర్ వేతనాలు ఇవ్వాలని కోల్ ఇండియా ఒప్పందం ఉన్నా సింగరేణిలో 35వేల మంది కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా చట్టాల అమలుకోసం ఉద్యమానికి సిద్ధంకావాలని ఐఎఫ్ టియు రాష్ట్రఉపాధ్యక్షులు జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. త్వరలో సిఈఆర్ క్లబ్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని




ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియు) రీజియన్ కార్యదర్శి నెమిల్ల సంజీవ్ అధ్యక్షత వహించగా పుష్ప రాజు, రాధా, లలిత, విజయ కుమారి, సంజీవరావు, లక్ష్మి, రమణ, పుష్ప, వెంకటేశ్వర్లు, జకరయ్య, నిర్మల, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పెళ్లి పేరుతో యువకుడిని ట్రాప్ చేసి కుచ్చుటోపీ పెట్టిన మహిళ...

కడప, జ్యోతి ప్రభంజనం,కడపకు చెందిన ఎస్తర్ రాణి వేంపల్లి మండలం కత్తులూరుకు చెందిన వెంకట ప్రసాద్ రెడ్డికి మధ్య రెండేళ్లుగా నడిచిన ప్రేమ వ్యవహారం పెళ్లి చేసుకుంటానని నమ్మించి



రూ.6 లక్షల వరకు వసూలు చేసిందని యువకుడి ఆరోపణ పులివెందుల వెటర్నరీ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఎస్తర్ రాణి..పెళ్లి బట్టలకు యువకుడితో కలిసి హైదరాబాదులో షాపింగ్ చేసిన ఎస్తర్ రాణిపొద్దున గండి క్షేత్రంలో పెళ్లి అనగానే పెళ్లి చేసుకుంటే అమ్మ ఉరి వేసుకుంటుందని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసిన కేడీ రాణి పోలీసులను ఆశ్రయించిన వెంకట ప్రసాద్ రెడ్డి.. కేసు నమోదు చేసుకొని మహిళను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న వేంపల్లి పోలీసులు.

# వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

ఎల్.బి.నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, ఆగస్టు 22: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, దివ్యాంగులకు న్యాయం చేయాలని ఎన్ పి



డి ఓ (నెట్వర్క్ అఫ్ పర్సన్స్ విత్ దిశబిలిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు సంబంధించి ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో పలువురు వికలాంగులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా



వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి, వికలాంగులకు న్యాయం చేయాలని సుధీర్‌రెడ్డి అన్నారు.వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించకుండా, వాటిని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా వరహి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం..!

ఎల్ బి నగర్, జ్యోతి ప్రభంజనం, ఆగస్టు, 22: వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరహి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హయత్‌నగర్, బి.ఎన్.రెడ్డి డివిజన్ల మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి గారు, మొద్దు లచ్చి రెడ్డి ఈ సందర్భంగా వరహి షాపింగ్ మాల్ యాజమా



న్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ మరియు నాయకులు ఇట్టబోయిన నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కేసుల దర్యాప్తుపై ప్రత్యేక శిక్షణ**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):దర్యాప్తులో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెం ఐఎంఏ ఫంక్షన్ హాల్లో శనివారం ఈగల్ ఫోర్స్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టానికి సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. శిక్షణలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల గుర్తింపు అరెస్టు సీజ్ ప్రక్రియ పంచనామా సాక్ష్యాల సేకరణ కేసు దర్యాప్తు చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో పాటించాల్సిన చట్టపరమైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్లు వాటి అమలు విధానం కోర్టు విచారణ సమయంలో ఎదురయ్యే అంశాలు దర్యాప్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సాక్ష్యాధారాల పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. దర్యాప్తులో చిన్నపాటి లోపాలు కూడా కోర్టు విచారణ సమయంలో న్యాయపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి దశలోనూ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.డ్రగ్స్ అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ఎన్‌డీపీఎస్ కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో కేసులను దర్యాప్తు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ దర్యాప్తులో చోటుచేసుకునే లోపాలను గుర్తించి వాటిని సవరించుకోవడంతో పాటు కేసుల పురోగతిపై పోలీసు అధికారులు శిక్షణలో తెలియజేసిన సూచనలు పాటించాలని సూచించారు. ప్రతి కేసులోనూ దర్యాప్తు



అధికారులు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పక్కా ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులు నిర్వహించి పోలీసు అధికారులకు సిబ్బందికి చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎల్.హెచ్.రాజేశ్వరరావు, ఫణి కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించి సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పి ఆర్.సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

నల్లగొండ: ఆగస్టు 22(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ నీలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.చైర్మన్‌గా బుస్సు శ్రీనివాస్, ధర్మకర్తలుగా కాసర్ల రామచంద్రం, గరిషె స్వప్న సతీష్, దోర్నాల లింగయ్య, మండలోజు శ్రీనివాసచారి, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా రాగిచేడు జయంత్‌కుమార్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యనిర్వహణాధికారి సుమతి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు.ప్రమాణ స్వీకారానికి ముందు నూతన పాలకవర్గ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూతన పాలకవర్గ సభ్యులను నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బుస్సు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నరసింహగౌడ్,



ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, వార్డు సభ్యులు బడే రవి, బొడిగె బాలరాజుగౌడ్, కుంభం కిష్టయ్య, రత్నం నాగరాజు, కురుమతి బిక్షపతి, కాసర్ల లక్ష్మీదేవమ్మ, నర్సింహ, నాయకులు బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నరసింహ, గోపగోని లింగస్వామి, గరిషె లింగస్వామి, పంతంగి రంగారావు, దుబ్బ కుమారస్వామి, ఆకుల శ్రీనివాస్, చెరుకు రామలింగం, బొడిగె సాయికుమార్, కుంభం భాషయ్య, బండ శ్రీనివాస్, బుస్సు శంకర్, బుస్సు అరుణ్, సీమ అంజయ్య, బుస్సు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

రంగారెడ్డి జిల్లా, జ్యోతి ప్రభంజనం,నందిహిల్స్ కాలనీలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఇటీవల జరిగిన ఆలయ నిర్వహణ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన పీవీకే ప్యానల్ సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు ఆలయ నిర్వహణను పారదర్శకంగా కొనసాగించాలనే సంకల్పంతో నూతన పాలకమండలి సభ్యులు బాధ్యతలు చేపట్టారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్‌గా పి. విజయ్ కుమార్, అధ్యక్షులుగా కె. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. లక్ష్మీనారాయణ, కోశాధికారిగా పి. శేషు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గౌరవ అధ్యక్షులుగా టి. రంగారావు, జె. సిద్ధప్ప వ్యవహరించనున్నారు.ఉపాధ్యక్షులుగా జె. కృష్ణా రెడ్డి, ఎన్. బొజ్జయ్య (గణేష్), సంయుక్త కార్యదర్శులుగా బి. సంజీవ రావు, పి. శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి. రవి, కె. మురళి చారి ప్రమాణ స్వీకారం చేశారు.సలహాదారులుగా బి. జగన్‌మోహన్ రెడ్డి, పి. అర్జున్ రావు, న్యాయ సలహాదారుగా ఇ. జంగయ్య, సహాయ కోశాధికారిగా యం. దామోదర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈసీ సభ్యులుగా పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పి. తిరుపతి రావు, యం. సురేష్ గుప్తా, కె. రెడ్యా నాయక్, లిక్కి కృష్ణా రెడ్డి, యం. సాయినాథ్ రెడ్డి, వై. బాలకృష్ణ, యు. శ్రీకాంత్



రెడ్డి, పి. శ్రీనివాస్, ప్రమాణ స్వీకారం చేశారు.మొత్తం 25 మంది నూతన పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి ఆలయ నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని, భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆలయ భక్తులు, నందిహిల్స్ కాలనీ ప్రజలు, పీవీకే ప్యానల్ సభ్యులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు.

# బీజేపీ హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షునిగా మర్రి మధుసూదన్ రెడ్డి నియామకం...!

ఎల్ బి నగర్, జ్యోతి ప్రభంజనం ప్రతినిధి, ఆగస్టు 22:భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమక్షంలో రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో పలు నూతన నియామకాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా హైకోర్టు కాలనీ డివిజన్ నూతన అధ్యక్షునిగా మర్రి మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లా సహాయ కార్యదర్శిగా సిరంగి సురేష్ కుమార్ , మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా పార్వతి గారు, జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా





గంగాని రాము , జిల్లా కార్యవర్గ సభ్యునిగా ప్రేమ్ చంద్ కి నియామక పత్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి గారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులను సత్కరించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బండారి భాస్కర్, యశ్పాల్ గౌడ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, నాయకులు సైదమ్మా, వెంకన్న, లింగ రెడ్డి, లక్ష్మణ్,వెంకన్న, జంగా రెడ్డి, తిరుమలేష్, రాజా శేఖర్,దామోదర్ రెడ్డి, యాదయ్య,విష్ణు, రీతిక్, తదితరులు పాల్గొన్నారు..

# స్వయంకృషితో మెట్టు మెట్టు ఎదిగి మెగాస్టార్‌గా నిలిచిన చిరంజీవిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**

కూకట్‌పల్లి,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,ఆగస్టు 22:చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మెగా బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మహామహులైన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాలు సినీ రంగాన్ని ఏలుతున్న సమయంలో చిరంజీవి తన స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రత్యేకమైన నటనతో తెలుగు సినీ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు. చిరంజీవి ని కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన చేసిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేకమందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవి కి దక్కుతుందని తెలిపారు.ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అగ్ర నటుడిగా ఎదిగి మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చిరంజీవి గారి జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బండి రమేష్ గారు పేర్కొన్నారు.



ఆయన సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.చిరంజీవి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గంధం రాజు, రంగమోహన్, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, తూము మనోజ్, ఎల్. రాజా, నళిని కాంత్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు, గోపాల్ చౌదరి, కామినేని వాసు, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# వారాహి సిక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపీ

ఎల్ బి నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, ఆగస్టు 22:శనివారం వనస్థలిపురం లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్,మొద్దు లచ్చి రెడ్డి, మనసురాబాద్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు వారాహి సిక్స్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారాహి సిక్స్ సంస్థ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించే ఇలాంటి వ్యాపార, సేవా సంస్థల ఏర్పాటు ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. కష్టమర్ల నమ్మకాన్ని పెంచుకోవడంలో సంస్థ నిరంతరం విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఘనమైన



ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం

**కార్మికులందరికీ కనీస వేతనాలు అందించేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కృషి అభినందనీయం**



రంగారెడ్డి, జ్యోతి ప్రభంజనం,కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 6వ వార్షికోత్సవాలకు కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తన తండ్రి వెంకటస్వామి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పటి నుంచి తనకు కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. కుకింగ్ గ్యాస్ డెలివరీ కార్మికులే కాకుండా ఎక్కడ పని చేసే కార్మికులకైనా కనీస వేతనాలు అమలు కావాలన్నది తమ ప్రభుత్వ అభిమతమన్నారు. కార్మిక శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నట్లు వివరించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. గిగ్ వర్కర్లకు కూడా ప్రత్యేక చట్టాన్ని చేసి రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. మధుయాష్కి మాట్లాడుతూ కార్మికుల పక్షపాతిగా మంత్రి వివేక్ పనిచేస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు . రాహుల్ గాంధీ సూచనల మేరకు గిగ్ వర్కర్లకు కూడా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. అమెరికాలోని భారత కాన్సులేట్ లో తాను పని చేస్తున్నప్పటి నుంచి వెంకటస్వామితోపాటు వారి కుటుంబ సభ్యులతో తనకు అనుబంధం ఉందన్నారు. వెంకటస్వామి ని నాన్న అని పిలిచేవాడినని గుర్తు చేసుకున్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు రావడానికి వెంకటస్వామి గారే కారణమని వివరించారు. మంత్రి వివేక్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని.. మంచి ఇండస్ట్రియలిస్ట్ గా కూడా పేరు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా తమ కంపెనీ ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చేలా జీవో విడుదల చేసి అమలు చేయడం మంత్రి వివేక్ వెంకటస్వామి కి పేద వర్గాల పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నేత ముద్దగోని



రామ్మోహన్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు , పన్యాల జైపాల్ రెడ్డి , గణేష్ నాయక్ , కుకింగ్ గ్యాస్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ , చామకూర రాజుగారు, కె.వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే పార్టీని పటిష్టంగా చేయాలి

**సంఘటన్ సృజన అభియాన్ లో భాగంగా రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం**

**హాజరైన ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్సీ మోహన్, ఎమ్మెల్యే మట్టా రాగమయి, పటేల్ రమేష్ రెడ్డి**

రంగారెడ్డి, జ్యోతి ప్రభంజనం,రాష్ట్ర రాజకీయాల్లో రంగారెడ్డి జిల్లా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతగా ఉండడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం జిల్లా పరిధిలోని ఎనిమిది నియోజకవర్గాల ఇన్చార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని శనివారం మందమల్లమ్మ చౌరస్తాలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఏఐసీసీ పరిశీలకులు, ఎమ్మెల్సీ సీవీ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా.. కోఆర్డినేటర్స్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , పటేల్ రమేష్ రెడ్డి , శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు, లోక్సభలో





ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి ఎన్నిక పారదర్శకంగా జరిగేలా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం ఎజెండాగా రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి ఎన్నిక కూడా సామాజిక సమీకరణాలను పరిగణలో తీసుకొని పారదర్శకంగా నూతన డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇప్పటివరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఎంతో సమర్థవంతంగా పనిచేశారని, వారి సేవలను అభినందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన తనకు రాష్ట్ర ఏర్పాటుతో జీవితాంతం ఆ సంతృప్తి ఉ ంటుందని.. పదవిలో ఉన్నామా లేమా అనే విషయాలను పట్టించుకోకుండా పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా ఓటర్ లిస్టులు వచ్చినందున అందరి ఓట్లు ఉన్నాయా లేవా అందరూ సరి చూసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మోహన్ గారు, మట్టా రాఘవయ్య, పటేల్ రమేష్ రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , శేర్లింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ , చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భరత్ , నాయకులు జంగారెడ్డి , ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , మధుసూదన్ రెడ్డి , దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , ఈసీ శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తతే ఆయుధం

**అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**తిరుమల అపార్ట్మెంట్లో సైదాబాద్ పోలీసుల అవగాహన కార్యక్రమం**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ఆగస్టు 22:సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైదాబాద్ ఏసీపీ ఎస్. వెంకట్రెడ్డి సూచించారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కూడా కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అవగాహనతో వ్యవహరిస్తే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. సైదాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో తిరుమల అపార్ట్మెంట్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ ఎస్. వెంకట్రెడ్డి పాల్గొని అపార్ట్మెంట్ వాసులకు పలు సూచనలు చేశారు. సైదాబాద్ సీఐ చంద్రమోహన్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సైబర్ మోసాల తీరు, వాటి నుంచి రక్షించుకునే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి మనకు తొలి రక్షణ. తెలియని వ్యక్తి పంపిన ఒక్క లింక్ జీవితకాల సంపాదనను ప్రమాదంలోకి నెట్టవచ్చు. కాబట్టి అనుమానం వచ్చిన ప్రతి సందర్భంలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. బ్యాంకు అధికారులు, పోలీసులు, ప్రభుత్వ సిబ్బంది పేరుతో ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, గోప్య సంకేతాలు, ఏటీఎం సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని సూచించారు. బహుమతులు, ఉద్యోగాలు, రుణాలు, పెట్టుబడులపై భారీ లాభాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మవద్దన్నారు. విద్యుత్ బిల్లు లేదా బ్యాంకు ఖాతా నిలిపివేస్తామని బెదిరించే సందేశాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని





తెలిపారు. సీఐ చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై కుటుంబ సభ్యులు కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, యువత అపరిచితుల నుంచి వచ్చే ఫోన్కాల్స్, సామాజిక మాధ్యమ సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, గోప్య సంకేతాలను ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. డబ్బును సంపాదించడానికి సంవత్సరాలు పడతాయి.. కానీ సైబర్ మోసగాళ్ల చేతిలో పడితే క్షణాల్లోనే నష్టపోవచ్చు. ఒక్కక్షణం ఆలోచించడం.. జీవితకాల పొదుపును కాపాడుతుంది" అని పోలీసులు ప్రజలకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు జరిగినా, సైబర్ మోసానికి గురైనా ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత బ్యాంకు, పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యువకులు పెద్దలు మహిళలు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సురవరం సుధాకరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నల్లగొండ, జ్యోతి ప్రభంజనం,ఆగస్టు 22:సీపీఐ పార్టీ జాతీయ నాయకుడు, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి వర్ధంతిని శనివారం చిట్యాలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం సుధాకరరెడ్డి చిత్రపటానికి సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్, మండల కార్యదర్శి అక్బర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సురవరం సుధాకరరెడ్డి జీవితాంతం ప్రజా సమస్యలపై పోరాడుతూ, కార్మికులు, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సుధాకరరెడ్డి చూపిన ప్రజా ఉద్యమాల బాటలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయడమే సురవరం సుధాకరరెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో



సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కె. షరీఫ్, బొల్లూరి లింగయ్య, పసుల దేవేందర్, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, ఏళ్ల రవి, కృష్ణయ్య, రవి, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ స్కూల్ లో పీపుల్ లీడర్ ఎన్నికలు

నల్లగొండ: ఆగస్టు 22(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మున్సిపాలిటీ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉట్టిపడేలా శనివారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ ఎన్నికలను నిర్వహించింది. విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకు న్నారు. ఎన్నికల్లో బాలుర విభాగంలో 9వ తరగతికి చెందిన ఏ. సాత్విక్ స్కూల్ పీపుల్ లీడర్గా ఎన్నికయ్యారు. బాలికల విభాగంలో ఆగు దివ్యభాను స్కూల్ పీపుల్ లీడర్గా విజయం సాధించారు. అలాగే స్పోర్ట్స్ హెడ్ బాయ్గా ఎస్.కె.సోను సోయల్, స్పోర్ట్స్ హెడ్ గర్ల్గా ఆర్. వైష్ణవి ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రకారం ప్రమాణ స్వీకారం చేయిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల ప్రక్రియను విద్యార్థులకు ఆచరణాత్మకంగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో స్కూల్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెం పొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని



అన్నారు. ఎన్నికల ద్వారా విద్యార్థులకు తమ బాధ్యతలు, హక్కులపై అవగాహన పెరుగుతుందని,తోటి విద్యార్థుల సమస్యలను యాజమా న్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసే నైపుణ్యం అలవడుతుందని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత, నైతిక విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో పాఠశాల స్థాయి ఎన్నికలు కీలకంగా ఉ పయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com